
పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
సోమవారం 30 డిసెంబర్ 2024 పేజీలు 8

## జగిత్యాల జిల్లాలో కుక్కను తిన్న చిరుత..?

# భయాందోళనలో గ్రామస్తులు..



**హైదరాబాద్ పెన్ పవర్:**జగిత్యాల జిల్లాలో చిరుత సంచారం కలకలం రేపింది. మెట్పల్లి మండలం రంగారావుపేట గ్రామ శివార్లో చిరుత సంచరిస్తున్నట్లు తెలిసి గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామ శివారులో తోటలో సగం తినిపడేసిన కుక్క మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు

- మిగతా 3లో...



కూనా శ్రీశైలంగౌడ్.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు..

# కాంగ్రెస్‌పార్టీ పరువు తీస్తే..! ఉపేక్షించేది లేదు..

**గాగిల్లాపూర్ 214 కబ్జాలో కాంగ్రెస్ నాయకులు..! అన్న వార్తకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే..**

- కబ్జాలను తక్షణమే తొలగించాలని సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో శ్రీశైలంగౌడ్..
- కాంగ్రెస్ పార్టీ పరువు తీసే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించిన శ్రీశైలంగౌడ్..
- కబ్జాల వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్న మాజీ ఎమ్మెల్యే కూనా..

-2లో

- దుండిగల్ మండలం గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 లో కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా..!
- కాంగ్రెస్ నేతల పేరుతో కబ్జాలకు పాల్పడుతున్నారని శనివారం ఆకుల సతీష్ పత్రికా ప్రకటన..
- సుమారు 1500 గజాల ప్రభుత్వ భూమి కబ్జాపై ఆదివారం "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనం..
- "పెన్ పవర్"తో పాటు పలు దినపత్రికల్లోనూ సర్వే నెం.214 ప్రభుత్వ భూమి కబ్జాపై వార్తా కథనాలు..
- దుండిగల్ తహశీల్దార్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి చర్యలు చేపట్టాల్సిందిగా సూచించిన కూనా..



## జనవరి 3 నుంచి నుమాయిష్.. ఆదాయంతో 20 విద్యా సంస్థలకు స్పాన్సర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి ఏటా నాంపల్లోని గ్రౌండ్స్ లో జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే నుమాయిష్ ఈ సారి 3కు వాయిదా పడింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై ప్రభుత్వం సంతాప దినాలను ప్రకటించినందు వలన వాయిదా వేసినట్లు ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహులు తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహించే 84వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, 2025 జనవరి 3 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి తో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ 85 ఏళ్ల నాటి చరిత్ర గలదని, ఎగ్జిబిషన్ సొసైటీ సిల్వర్ జూబ్లీ, గోల్డెన్ జూబ్లీ, డైమండ్ జూబ్లీ, ప్లాటినం జూబ్లీ జరుపుకుందని తెలిపారు. ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ నుండి వచ్చే ఆదాయంతో తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న 20 విద్యా సంస్థలను స్పాన్సర్ చేస్తున్నామని అన్నారు. ఎగ్జిబిషన్ నుండి వచ్చే ఆదాయం ద్వారా ప్రతి సంవత్సరం సుమారు 30 వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు.

-3 లో

# కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధానికి ఏం సంబంధం?

- కేంద్రాన్ని ఎదిరిస్తే కేసులు పెడుతున్నారన్న కవిత
- తప్పు చేసిన వారిపై కేసులు పెడతారన్న రఘునందన్ రావు
- తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రాన్ని ఎదిరించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించడం పట్ల బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో స్పందించారు. కేటీఆర్ పై కేసుతో బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధం? అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు పెడతారని, కోర్టు ముందు నిలబెడతారని... ఇందులో కేంద్రం పాత్ర ఏముంటుందని అన్నారు. కేసులతో భయపెట్టాలని తాము అనుకుంటే మొదట కేసీఆర్ నే ఎత్తుకెళ్లేవాళ్లమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు చచ్చిన పాముల వంటివారని, ఉనికిని చాటుకోవడానికే కేటీఆర్, కవిత, హరీశ్ రావు వంటి వారు ఎక్కడో ఓ చోట మాట్లాడుతుంటారని విమర్శించారు. కవిత ఓ మహిళ కాబట్టి సరిపోయిందని, లేకపోతే ఆమె చేసిన వ్యాఖ్యలకు తన సమాధానం మరోలా ఉండేదని రఘునందన్ రావు స్పష్టం చేశారు.మరీ అంత ఎగిరిపడొద్దు... జనాలు ఇప్పటికే ఓసారి బండకేసి కొట్టారు... ఇంకా ఎగిరిపడితే మళ్లీ బండకేసి కొడతారు అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పట్టిన దరిద్రం బీఆర్ఎస్ అని విమర్శించారు.




గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214
ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం..




- దుండిగల్ మండలం గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214 లో కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా..!
- కాంగ్రెస్ నేతల పేరుతో కబ్జాలకు పాల్పడుతున్నారని శనివారం ఆకుల సతీష్ పత్రికా ప్రకటన..
- సుమారు 1500 గజాల ప్రభుత్వ భూమి కబ్జాపై ఆదివారం "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనం..
- "పెన్ పవర్"తో పాటు పలు దినపత్రికల్లోనూ సర్వే నెం.214 ప్రభుత్వ భూమి కబ్జాపై వార్తా కథనాలు..
- దుండిగల్ తహశీల్దార్‌కి, మున్సిపల్ కమిషనర్‌కి చర్యలు చేపట్టాల్సిందిగా సూచించిన కూనా..

## కాంగ్రెస్‌పార్టీ పరువు తీస్తే..!

# ఉపేక్షించేది లేదు..

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెడ్డి దృష్టికి తీసుకెళ్తా: మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్..

దుండిగల్ మండలం గాగిల్లాపూర్ సర్వే నెం.214 ప్రభుత్వ భూమిలో సుమారు 1500 గజాలు కబ్జాకు గురైనట్లు విషయం తెలియగానే..! మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌కి, దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్‌కి, దుండిగల్ కమిషనర్‌కి తాను ఫోన్ చేసి ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు చేసినట్లు, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూనా శ్రీశైలంగౌడ్ "పెన్ పవర్" ప్రతినిధితో తెలిపారు.. ప్రస్తుతం పనులు నిలిపి వేశామని అధికారులు చెప్పడంతో..! వెంటనే చర్యలు తీసుకోవాలని, లేని యెడల దానకిషోర్ దృష్టికి తీసుకెళ్తానని శ్రీశైలంగౌడ్ అన్నారు..ఈ కబ్జా వ్యవహారంపై ఆయన ప్రత్యేకంగా ఆరాతీసినట్టు తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ పేరుతో కబ్జాలకు పాల్పడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానంటూ తెలిపారు..

### గాగిల్లాపూర్ 214 కబ్జాలో కాంగ్రెస్ నాయకులు..! అన్న వార్తకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే..

- కబ్జాలను తక్షణమే తొలగించాలని సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో శ్రీశైలంగౌడ్..
- కాంగ్రెస్ పార్టీ పరువు తీసే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించిన శ్రీశైలంగౌడ్..
- కబ్జాల వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్న మాజీ ఎమ్మెల్యే కూనా..



కూనా శ్రీశైలంగౌడ్.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, డిసెంబర్ 29:** మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం గాగిల్లాపూర్ ప్రభుత్వ భూమి కబ్జాలో, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడికి అండగా ఓ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉన్నట్లు ఆకుల సతీష్ అసరోపిస్తూ.. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనతో ఆదివారం పెన్ పవర్ దినపత్రికలో ప్రత్యేక కథనంగా ప్రచురించగా..! పలు దినపత్రికలోనూ వచ్చిన వార్తా కథనాలకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాష్ట్ర నాయకుడు కూనా శ్రీశైలంగౌడ్ తీవ్రంగా స్పందించారు.. కాంగ్రెస్ పార్టీ పరువు తీసే విధంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడితే..! ఉపేక్షించేది లేదని కబ్జాదారులను ఆయన హెచ్చరించారు..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మండల పరిధిలోని గాగిల్లాపూర్ సర్వే నెంబర్ 214లో కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుందని పత్రికల్లో వచ్చిన కథనాలతో..!మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి,దుండిగల్ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కి ఫోన్ చేసి మాట్లాడినట్లు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ "పెన్ పవర్" ప్రతినిధితో తెలిపారు.. గాగిల్లాపూర్ 214 ప్రభుత్వ స్థలం కబ్జాలాపై ఆరా తీసిన ఆయన..! కాంగ్రెస్ పార్టీ పరువు తీస్తే సహించేది లేదన్నారు..వెంటనే చర్యలు తీసుకోవాలి అంటూ దుండిగల్ మండలం తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు, జిల్లా అదనపు కలెక్టర్‌కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు..




గాగిల్లాపూర్ ప్రభుత్వ స్థలం కబ్జాపై పెన్ పవర్ దినపత్రికలో వచ్చిన వార్తా కథనం..

### సంపన్నులకో న్యాయం..! సామాన్యులకో న్యాయమా..?

ఫిర్యాదులపై "తహశీల్దార్- మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలని.. ప్రభుత్వ భూముల కబ్జాలపై రెవెన్యూ అధికారులు..! అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులు, తక్షణమే స్పందించాలని కూనా శ్రీశైలంగౌడ్ అన్నారు.. 60 గజాల్లో సామాన్యుడు ఇళ్ళు నిర్మించుకుంటే వెంటనే చర్యలు తీసుకునే అధికారులు 1500 గజాల్లో అనుమతుల్లేని కమర్షియల్ గోదాము నిర్మాణం చేపడుతుంటే తహశీల్దార్, కమిషనర్, ఏం చేస్తున్నారని కూనా శ్రీశైలంగౌడ్ ప్రశ్నించారు.. చర్యలు తీసుకోకపోతే..! అధికారుల వ్యవహార శైలిపై మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ధానకిషోర్‌కి ఫిర్యాదు చేస్తానని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూనా శ్రీశైలంగౌడ్ తెలిపారు.

# ఎమ్మెల్యే చేతులమీదుగా.. నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, డిసెంబర్ 29:** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, కే.పీ.వివేకానంద ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ వస్తున్నామని, క్యాలెండర్‌లో తిథి, వార, నక్షత్రాలతో పాటు సామాన్యులకు నిత్యకృత్యాలైన అనేక విషయాలను క్యాలెండర్‌లో పొందుపరచడం అందరికి ఎంతగానో ఉపయోగకరంగా

ఉంటుందని అన్నారు.. బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ సంస్థ ఆరంభించిన నాటినుండి అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, అనేక విషయాలతో కూడిన క్యాలెండర్‌లు ముద్రించి అందరికి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు.. అనంతరం 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిని కలిసి 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, రామదాసు పరశురామ శర్మ, గురజాడ రంగారావు, ఉపాధ్యక్షులు శ్రీరామ శర్మ చక్రధారి, గడ్డం రాంబాబు, కార్యదర్శులు

శ్రీధరాచార్యులు, న్యాయవాది కమలాకర్, జనమంచి శశికుమార్, సాయిరాం, దుర్గానాగమోహన్, చింతపట్ల వెంకటరమణాచార్యులు, శశాంకాచార్యులు, గోవర్ధన్ రావు, దివాకర్, సూర్యనారాయణ, మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు...

## జనవరి 3 నుంచి నుమాయిష్.. ఆదాయంతో 20 విద్యా సంస్థలకు స్పాన్సర్

- మొదటి పేజి తరువాయి

నుమాయిష్ ప్రదర్శన ద్వారా చిన్న మధ్య తరగతి వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నామని.. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఇతర రాష్టాల నుంచి పెద్ద ఎత్తున ఈ నుమయిష్ లో స్టాల్స్ ఏర్పాటు చేస్తుంటారని, అన్ని డిపార్ట్మెంట్ కి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రదర్శనలో 2వేలకు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈసారి ఎక్సబిషన్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని, మినీ ట్రైన్ తో పాటు డబుల్ డెక్కర్ బస్ రైడ్ ఏర్పాటు చేస్తున్నామని నుమాయిష్ ట్రెజరర్ తెలిపారు. టీ హబ్ తో టై అప్ అయ్యామని.. %వావస% స్ట్రీక్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే యశోద గ్రూప్స్ ఆధ్వర్యంలో మెడికల్ సెంటర్ ఏర్పాటు ఉంటుందని, ఫైర్ సేఫ్టీ కి సంబంధించి అన్ని జాగ్రత్తలు పాటిస్తూ అందుబాటులో 2 ఫైర్ ఇంజన్స్, వాటర్, 100 సీసీ కెమెరాలు, సెక్యూరిటీ, వాలంటీర్స్ తో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఎంట్రీ టికెట్ రేట్లు రూ.40 నుంచి 50కి పెంపు..

నుమాయిష్ ఎంట్రీ టికెట్ రేట్లను రూ.40 నుంచి రూ.50కు పెంచుతున్నట్లు ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రెటరీ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సారి ఆన్ లైన్ లో టికెట్లు బుక్ చేసుకునే సౌకర్యం కల్పిస్తామని అన్నారు. సాధారణ రోజుల్లో సాయంత్రం 4 నుండి రాత్రి 10:30 ఉంటుందని.. శని, ఆదివారాల్లో రాత్రి 11 వరకు కొనసాగుతుందని తెలిపారు. గతంలో వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ %వీ౯ా% కి మించి అమ్మినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈసారి అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత సంవత్సరం 22 లక్షల మంది నుమయిష్ కి హాజరయ్యారని, ఈసారి మరో 5 లక్షలు పెరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## జగిత్యాల జిల్లాలో కుక్కను తిన్న చిరుత..?

# భయాందోళనలో గ్రామస్తులు..

- మొదటి పేజి తరువాయి

ఆందోళన చెందుతున్నారు. అది చిరుత తిని వదిలేసిన కుక్క మృతదేహమేనని గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

చిరుత సంచారం గురించి తెలిసి చుట్టు పక్కల గ్రామాల్లో భయాందోళనలు మొదలయ్యాయి. ఎప్పుడ ఎవరిపై దాడి చేస్తుందోననే భయంతో ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు. చాలా మంది ఇళ్లలోనుంచి బయటకు రావటానికి భయపడుతున్నారు. అదేక్రమంలో ఫారెస్టు అధికారులు గ్రామస్తులు ఒంటరిగా శివారులోకి వెళ్ళొద్దని సూచించారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే గుంపులుగా వెళ్లాలని సూచించారు.

గ్రామం దాటి వెళ్లకుండా ఒకరోజు రెండు రోజులు ఉండగలమని, కానీ ఇలా ఎన్నాళ్ల భయపడుతూ బయటికి వెళ్లకుండా ఉండాలని ఆందోళన చెందుతున్నారు గ్రామస్తులు. తమ పిల్లలకు, పశువులకు ఎప్పటికైనా ప్రమాదమేనని, అధికారులు వీలైనంత తొందరగా పట్టుకొని అడవులకు తరలించాని కోరుతున్నారు.

## కన్హా శాంతివనంను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని కన్హా గ్రామంలోని కన్హా శాంతివనంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం (23 డిసెంబర్ 2024) సందర్శించారు. శాంతివనంలో చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్ కు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, చదవడం వంటి స్కిల్స్ ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించడం చూసి సీఎం వారిని అభినందించారు. ఇలాంటి స్కిల్స్ ను ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్ లోనూ అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్ ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన విధానాలను నిర్వాహకులు ముఖ్యమంత్రికి వివరించారు. శాంతి వనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్ ను చూసిన అనంతరం మెడిటేషన్ సెంటర్ వద్ద గలిబుడ (%+ఖ్రీఅఎబఖ్రు (ూఎఅవత్అటఅఎ చీఖ్రుఎవ: ఎఅశ్రీసవతీస్త్రుఖతీసఖ్రు ూశీజూబశ్రీఅటశీశ్రీఖ్రు%) మొక్కను నాటి మెడిటేషన్ హాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ఎమ్మెల్యే శంకరయ్య, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పల్టీ కొట్టిన బస్సు.. నలుగురు మృతి, 40 మందికి గాయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఒడిశాలో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం(డిసెంబర్ 29) తెల్లవారుజామున కోరాపుట్ జిల్లా సమీపంలో దాదాపు 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో 40 మందికి గాయాలయ్యాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బస్సు కటక్‌లోని నియాలీ నుండి దాదాపు 50 మంది భక్తులతో గుప్తేశ్వర్ ఆలయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బోయిపరిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాపరిఘాటి కొండ ప్రాంతంలో పదునైన మలుపులో బస్సు అదుపు తప్పి పల్టీ కొట్టింది. తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రయాణికుల ఆర్తనాదాలు విని అటుగా వెళ్తున్న వారు అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు క్షతగాత్రులను సమీపంలోని బోయిపరిగూడ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పలువురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉందని నివేదికలు సూచిస్తున్నాయి.ప్రమాదం జరిగిన వెంటనే మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి మోహన్ మాఝీ తన సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు.

## చిక్కడపల్లి పోలీసుల నోటీసులకు సంధ్య థియేటర్ సమాధానం



**హైదరాబాద్ పెన్ పవర్:**పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన నేపథ్యంలో... హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ ఘటనపై నమోదైన కేసులో థియేటర్ మేనేజ్ మెంట్ వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. కాగా, పోలీసుల నోటీసులపై సంధ్య థియేటర్ యాజమాన్యం సమాధానమిచ్చింది. తమ న్యాయవాదుల ద్వారా చిక్కడపల్లి పోలీసులకు లేఖను పంపింది. తమ థియేటర్ కు అన్ని అనుమతులు ఉన్నాయని ఆ లేఖలో స్పష్టం చేసింది. 45 ఏళ్లుగా థియేటర్ నిర్వహిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇటువంటి ఘటన చోటుచేసుకోలేదని వెల్లడించింది. డిసెంబరు 4వ తేదీ రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో ప్రదర్శిస్తున్న సమయంలో థియేటర్ లో 80 మంది సిబ్బంది విధుల్లో ఉన్నారని తెలిపింది. డిసెంబరు 4, 5 తేదీల్లో సంధ్య థియేటర్ ను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఎంగేజ్ చేసుకుందని వివరించింది. గతంలో అనేక సినిమాల విడుదల సమయంలో ఆయా చిత్రాల హీరోలు తమ థియేటర్ కు వచ్చారని వెల్లడించింది. థియేటర్ కు వచ్చే వారి కోసం కార్లు, బైక్ లకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కూడా ఉందని తెలిపింది. ఈ మేరకు పోలీసులకు ఆరు పేజీల లేఖతో సంధ్య థియేటర్ మేనేజ్ మెంట్ సమాధానమిచ్చింది

# అల్లు అర్జున్ కేసుపై స్పందించిన డీజీపీ జితేందర్.. ఏమన్నారంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నటుడు అల్లు అర్జున్ మీద నమోదు అయిన కేసుపై తెలంగాణ డీజీపీ జితేందర్ మరోసారి స్పందించారు. ఇయర్ ఎండింగ్ సందర్భంగా ఆదివారం (డిసెంబర్ 29) తెలంగాణ యాన్యువల్ క్రైమ్ రిపోర్ట్ నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ కేసుపై జర్నలిస్టులు డీజీపీని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నటుడు అల్లు అర్జున్ కేసు కోర్టు పరిధిలో ఉందని.. ఈ కేసులో సమగ్ర విచారణ జరుగుతుందని తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున దీనిపై ఇప్పుడు మేం ఏం మాట్లాడలేమని అన్నారు.

అలాగే.. ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పోలీసుల వరుస ఆత్మహత్యల అంశంపైన డీజీపీ రియాక్ట్ అయ్యారు. ఈ ఏడాదనే కాదు.. ప్రతి సంవత్సరం ఏదో ఒక కారణంతో ఇలాగే కొందరు పోలీసులు సూసైడ్ చేసుకుంటున్నారని.. ఆర్థిక పరమైన ఇబ్బందులు, వ్యక్తిగత ఇబ్బందులు, ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ తో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని క్లారిటీ ఇచ్చారు. కొన్ని కేసుల్లో వర్క్ ప్రెజర్స్ వలన కూడా పోలీసులు ఆత్మహత్య లు చేసుకుంటున్నట్లు గుర్తించామని చెప్పారు. పోలీసులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని పోలీసులకు పిలుపునిచ్చారు. కాగా, 2024, డిసెంబర్ 4వ తేదీన పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. తొక్కిసలాట ఘటనపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో హీరో అల్లు అర్జున్ ను చిక్కడపల్లి పోలీసులు ఏ11 ముద్దాయిగా చేర్చారు.

2024 డిసెంబర్ 13న ఈ కేసుకు సంబంధించి హీరో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా.. బన్నీకి నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దీనిని సవాల్ చేస్తూ అల్లు అర్జున్ హై కోర్టును ఆశ్రయించగా అక్కడ బన్నీకి ఊరట దక్కింది. హైకోర్టు అల్లు అర్జున్ కు 4 వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో పుష్ప చంచల్ గూడ జైలు నుండి బయటకు వచ్చిన విషయం తెలిసిందే.

# కేవలం నోటి మాటలతో ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారు: ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు బాధాకరమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్రాలలో వర్గీకరణ చేయొచ్చు అనే నోటి మాటలతో ఏబీసీడీ వర్గీకరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఆదిలాబాద్ లో మాలల మహాసభకు హాజరైన వివేక్.. భవిష్యత్తు లో ఇలాంటి జడ్జిమెంట్ తో రిజర్వేషన్లు వెత్తేసే కుట్ర జరుగుతుందని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సీల గురించి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అన్నారు. నిజంగా ఎస్సీలలో ఉన్న పేదరికాన్ని, వివక్షను గురించి మాట్లాడి.. వెనక బడిన వారిని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా మాట్లాడాల్సిందని అన్నారు.

ఎస్సీ కులాలలను విభజించి రిజర్వేషన్లను ఎత్తేసే కుట్ర జరుగుతోందని, దళితులను మరింత బలహీన పరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివేక్ అన్నారు. గత 3 వేల ఏండ్లుగా దళితులపై కుల వివక్ష ఉందని.. అదే విధంగా 3 వేల ఏండ్ల నుంచి మాలలపై వివక్ష ఉందని.. అదిఇప్పటికీ కొనసాగుతోందని అన్నారు. రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రిజర్వేషన్ ఫలాలు ఎవరికి ఎక్కువ దక్కాయో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. మాలలను మరింత బలహీన పరిచేందుకే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని రాజకీయ నాయకులు నమ్ముతున్నారని, వారిపై ఒత్తిడి చేయడం వలన వారికి నిజానిజాలేంటో తెలుస్తాయని అన్నారు. అంబేడ్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరమని, బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని ఎమ్మెల్యే వివేక్ విమర్శించారు. అమిత్ షా మాటలనే అందరూ నమ్ముతున్నారని, దళితులపై వారి దృక్పథం ఎప్పటికీ మారదని అన్నారు.మూడేళ్ల నుంచి మాలలపై కుట్ర జరుగుతోందని, మాలల గురించి మాట్లాడితే తనపై పై కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని చాలా మంది అంటున్నారని అన్నారు. ఏది ఏమైనా మాలల హక్కులను కాపాడే బాధ్యత తనపై ఉందని, అందరి సహకారంతో ముందుకెళ్తానని తెలిపారు.

మాలలను మరింత బలహీన పరిచే కుట్ర జరుగుతుందని, కానీ మాలల సత్తా ఏమిటో సింహ గర్జన తర్వాత అందరికీ తెలిసిందని ఆయన అన్నారు. గతంలో మాలలను ఒకే వేదికపైకి తీసుకురావాలని చాలా ప్రయత్నం చేశామని, తీసుకురాలేకపోయామని.. కానీ సుప్రీం కోర్టు తీర్పు తర్వాత మాలలంతా ఒక్కటయ్యారని కొనియాడారు. సొంత ఖర్చులతో మాలలంతా తరలి వచ్చి సభను విజయవంతం చేశారని తెలిపారు.

# కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ.. అంత్యక్రియలు, స్మారక నిర్మాణంపై మాటల యుద్ధం



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ కు స్మారక నిర్మాణ స్థలం కేటాయింపు విషయంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని గట్టెక్కించిన మహానేతను కేంద్రంలోని బీజేపీ సర్కారు అవమానిస్తున్నదని కాంగ్రెస్ఆరోపించగా.. మాజీ ప్రధాని మృతితో కాంగ్రెస్‌నీచ రాజకీయాలు చేస్తున్నదంటూ బీజేపీ మండిపడింది. స్మారక నిర్మాణం చేపట్టేందుకు వీలున్న స్థలంలోనే మన్మోహన్ సింగ్అంతిమ సంస్కారాలు పూర్తిచేయాలని కాంగ్రెస్ తొలుత కోరింది. ఈ మేరకు ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే శుక్రవారం ఉదయం ఫోన్‌లో మాట్లాడారు.

మాజీ ప్రధానులు, రాజనీతిజ్ఞులకు అంత్యక్రియలు నిర్వహించిన ప్రదేశంలోనే స్మారకాలు ఏర్పాటుచేయడం దేశంలో సంప్రదాయంగా వస్తున్నదని పేర్కొన్నారు. ఇదే విషయమై మోదీకి ఖర్గే లేఖ కూడా రాశారు. ఆపై- నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ అంత్యక్రియలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. భరతమాత గొప్ప పుత్రుడు, సిక్కు సమాజానికి చెందిన మొదటి ప్రధాని అయిన మన్మోహన్‌సింగ్అంత్యక్రియలను నిగమ్‌బోధ్ ఘాట్‌లో నిర్వహిస్తూ.. ఆయనను కేంద్రం అవమానపరుస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. కేంద్రంలోని బీజేపీ సర్కారుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.


స్మారకం నిర్మించాలని కేబినెట్ నిర్ణయం..

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పై కాంగ్రెస్ డర్టీ పాలిటిక్స్‌చేస్తున్నదని బీజేపీ మండిపడింది. రాహుల్‌గాంధీ పోస్ట్ దురదృష్టకరమని, సిగ్గుచేటని బీజేపీ ఎంపీ సంబిత్‌పాత్ర మండిపడ్డారు. "మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు స్మారకం నిర్మించాలని కేబినెట్ లో నిర్ణయించాం. ఈ మేరకు స్థలం కేటాయిస్తామని ఆయన కుటుంబ సభ్యులతోపాటు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశాం. దీనికి కొంత సమయం పడుతుందని చెప్పాం" అని పేర్కొన్నారు. అయినా.. కాంగ్రెస్ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. రాజకీయాల్లో ఇదే అత్యంత పతనం అని విమర్శించారు. ఇలాంటి సమయంలో గౌరవప్రదంగా వ్యవహరించాల్సిందిపోయి.. రాహుల్ దిగజారి ట్వీట్స్‌చేస్తున్నారని ఫైర్ అయ్యారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అంత్యక్రియల విషయంలో కాంగ్రెస్ ఎలా వ్యవహరించిందో గుర్తుచేసుకోవాలని చురకలంటించారు.

నిగమ్ బోధ్ ఘాట్ ప్రత్యేకతలివే..

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌అంత్యక్రియలు నిర్వహించిన నిగంబోధ్‌ఘాట్ కు చాలా ప్రత్యేకత ఉన్నది. ఇది పురాతనమైన శ్మశాన వాటిక. దీన్ని ఇంద్రప్రస్థ రాజు యుధిష్ఠిరుడు స్థాపించినట్టు నమ్ముతారు. ఇక్కడ దేవతలు సంచరిస్తారని విశ్వసిస్తుంటారు. ఇక్కడ కేంద్ర మాజీ మంత్రి అరుణ్‌జైట్లీ నుంచి జనసంఘ్ వ్యవస్థాపకుడు సుందర్‌సింగ్‌భండారీ వరకు అనేకమంది ప్రముఖుల అంత్యక్రియలు నిర్వహించారు. అయితే, దీన్ని అధికారికంగా అబారి పంచాయతీ వైష్ బిసా అగర్వాల్ 1898లో స్థాపించారు.

# ఆ లేఖలో ఏముంది.. షోకాజ్ నోటీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం సమాధానం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైద్రాబాద్ సంధ్య థియేటర్ ఘటనపై పోలీసుల షోకాజ్ నోటీసులకు యాజమాన్యం ఇచ్చింది. సంధ్య థియేటర్ ఘటనపై- 6 పేజీల లేఖను న్యాయవాదుల ద్వారా పోలీసులకు పంపింది థియేటర్ యాజమాన్యం. సంధ్య థియేటర్ యాజమాన్యం. సంధ్య థియేటర్ కు అన్ని అనుమతులు ఉన్నాయిని నోటీసులో యాజమాన్యం పేర్కొంది. - గత 45 ఏళ్లుగా ఈథియేటర్ ప్రేక్షకులకు అందుబాటులో ఉందని.. గతంలో ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని తెలిపింది.పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్లో 80 మంది తమ సిబ్బంది విధుల్లో ఉన్నారని పోలీసులకు యజమాన్యం తెలిపింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో థియేటర్ నిర్వహణ బాధ్యతను మైత్రి మూవీస్ తీసుకుందని లేఖ ద్వార తెలిపింది. గతంలో అనేక సినిమాల విడదల సందర్భంగా హీరోలు, ప్రముఖ నటులు థియేటర్ కు వచ్చి సినిమాలను వీక్షించారని.. ఎన్నడూ ఇలాంటి ఘటన చోటు చేసుకోలేదని పేర్కొంది. సంధ్య థియేటర్లో కారులకు, ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఉందని, భద్రతా పరమైన చర్యలు తీసుకున్నామని పోలీసులకు థియేటర్ యజమాన్యం తెలిపింది.

ప్పు-2 ప్రీమియర్ షో సమయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోవడం, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న విషయం తెలిసిన విషయమే. ఈ ఘటనపై యాజమాన్యాన్ని బాధ్యులుగా చేస్తూ థియేటర్ లైసెన్స్ ను ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని చిక్కడపల్లి పోలీసులు షోకాజ్ నోటీసులు పంపించారు. పోలీసుల నోటీసులకు సంధ్య థియేటర్ యాజమాన్యం 6 పేజీల లేఖ ద్వారా సమాధానం పంపింది.

## నితీశ్ కుటుంబం భావోద్వేగ క్షణాలపై నారా భువనేశ్వరి స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగుతేజం నితీశ్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా గడ్డపై సాధించిన సెంచరీ అందరినీ ఆకట్టుకుంది. తండ్రి కలను నెరవేరుస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన నితీశ్ కుమార్ రెడ్డి... మెల్బోర్న్ టెస్టులో సెంచరీ ద్వారా తన ఆగమనాన్ని ఘనంగా చాటాడు. నిన్న మూడో రోజు ఆట ముగిసిన అనంతరం నితీశ్ ను అతడి తల్లిదండ్రులు, సోదరి హోటల్ కు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య భావోద్వేగాలు ఉప్పొంగాయి. దీనికి సంబంధించిన వీడియోను బీసీసీఐ పోస్టు చేయగా... దీనిపై ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి స్పందించారు. కుటుంబ సభ్యుల మధ్య మధుర క్షణాలను ఈ అందమైన వీడియోలో చక్కగా ఒడిసిపట్టారని ఆమె ట్వీట్ చేశారు.

"మన యువ తార నితీశ్ కుమార్ రెడ్డి అద్భుత సెంచరీ పట్ల అందరం గర్విస్తున్నాం. అతడు సాధించిన ఘనత చిన్నదేమీ కాదు. తద్వారా తన కుటుంబాన్ని గర్వించేలా చేశాడు. కుటుంబ సభ్యులు చేసిన త్యాగాలకు తన సెంచరీ ద్వారా తగిన నజరానా అందించాడు. బిడ్డ కలను నిజం చేయడానికి ఎల్లవేళలా మద్దతుగా నిలుస్తూ ప్రతి దశలోనూ తోడుగా ఉన్న అతడి తల్లిదండ్రులకు శుభాభినందనలు. అంతేకాదు, అతి పెద్ద కుటుంబంగా పేర్కొనే మనందరి తెలుగు సమాజాన్ని నితీశ్ గర్వపడేలా చేశాడు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా విజయ ప్రస్థానం కొనసాగించాలని కోరుకుంటున్నాను" అంటూ నారా భువనేశ్వరి దీవెనలు అందజేశారు. అంతేకాదు, బీసీసీఐ పోస్టు చేసిన వీడియోను కూడా ఆమె షేర్ చేశారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్‌పై చర్యలు తీసుకోండి: పోలీసులకు ఓయూ జేఏసీ ఫిర్యాదు



**హైదరాబాద్ పెన్ పవర్:**అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన ఓయూ జేఏసీ నేతలు ఓయూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తమను చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరింపు కాల్స్ చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు బెదిరింపు కాల్స్ మళ్లీ చేస్తే 30 వేల మందితో అల్లు అర్జున్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇంటి పై దాడి చేసినందుకు అల్లు అర్జున్ కు వెంటనే క్షమాపణ చెప్పాలని గత కొన్ని రోజులుగా బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, తమను చంపేస్తామని అల్లు అర్జున్ ఫ్యాన్స్ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు ఆర్మీ, అల్లు అర్జున్ ఫ్యాన్స్ పేరుతో వందల కాల్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తన అనుచరులు, ఫ్యాన్స్ నుంచి ఫోన్ కాల్స్ రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అల్లు అర్జున్ ది అని లేదంటే వేల మందితో మరోసారి ముట్టడిస్తామని హెచ్చరించారు.

## గంజాయి కేసులో కేరళ ఎమ్మెల్యే కొడుకు అరెస్ట్..!

**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళ ఎమ్మెల్యే, సీపీఎం నేత యు.ప్రతిభ కొడుకును గంజాయి కేసులో ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే కొడుకుతో పాటు మొత్తం తొమ్మిది మంది యువకులను అరెస్టు చేశామని చెప్పారు. అలప్పుజ జిల్లాలోని కుట్టనాడులో గంజాయి సిగరెట్లు తాగుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. అయితే, పట్టుబడ్డ గంజాయి చాలా స్వల్ప మొత్తం కావడంతో వారందరినీ బెయిల్ పై విడుదల చేసినట్లు చెప్పారు. ఈ వార్తలు మీడియా ప్రసారం చేయడంతో ఎమ్మెల్యే ప్రతిభ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కొడుకు అరెస్టు కేవలం పుకారు మాత్రమేనని స్పష్టం చేశారు.తన కొడుకు అతడి స్నేహితులతో కలిసి కూర్చున్న సమయంలో ఎక్సైజ్ అధికారులు అక్కడికి వచ్చారని, అందరితో పాటు తన కొడుకును కూడా ప్రశ్నించారని చెప్పారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయొద్దని కోరారు. ఈ వార్తలు చూసి తనకు చాలామంది ఫోన్ చేస్తున్నారని, నిరాధార కథనాలను ఇప్పటికైనా ఆపేయాలని కోరారు. తన కొడుకు అరెస్టు వార్తలు నిజమే అయితే తాను బహిరంగ క్షమాపణ చెబుతానని, తప్పుడు వార్తలైతే మీడియా కూడా క్షమాపణ చెప్పాలని అన్నారు. కాగా, అరెస్టు వార్తలపై ఎమ్మెల్యే ప్రతిభ కొడుకు కూడా సోషల్ మీడియాలో స్పందించాడు. గంజాయి కేసులో తనను అరెస్టు చేశారంటూ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజంలేదని సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశాడు.

## వరల్డ్ రికార్డు సాధించిన రామ్ చరణ్ కటౌట్ - హెలికాప్టర్‌తో పూల వర్షం





**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవాడ బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో రామ్ చరణ్ భారీ కటౌట్ వెలిసింది. గేమ్ ఛేంజర్ చిత్రం విజయవంతం కావాలని కోరుతూ రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో 256 అడుగుల కటౌట్ ఏర్పాటు చేశారు. రామ్ చరణ్ కటౌట్ ఇంటర్నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించింది. నిర్మాత దిల్ రాజు రికార్డు సంస్థ ప్రతినిధుల నుంచి అవార్డను అందుకున్నారు. ఇవాళ సాయంత్రం రామ్ చరణ్ కటౌట్‌ను ఆవిష్కరించారు. హెలికాప్టర్ ద్వారా కటౌట్‌పై పూలు వర్షం కురిపించారు. ఈ కార్యక్రమానికి గేమ్ ఛేంజర్ చిత్ర బృందం, తెలుగు రాష్ట్రాల్లోని మెగా అభిమానుల నాయకులు హాజరయ్యారు.
దేశంలోనే అతి పెద్ద కటౌట్ : రామ్ చరణ్ భారీ కటౌట్ ఏర్పాటుపై దేశవ్యాప్తంగా అద్భుతమైన స్పందన వస్తుందని అభిమానులు తెలిపారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చిరుతతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించి ఎన్నో విజయాలు అందుకున్నారని అభిమానులు వివరించారు ఈ భారీ కటౌట్ దేశంలోనే అతి పెద్దదని మెగా అభిమానులు అన్నారు. ఆయన విజయాన్ని ఆకాంక్షిస్తూ భారీ కటౌట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. గేమ్ ఛేంజర్ చిత్రం ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.సంక్రాంతి బరిలో గేమ్ ఛేంజర్ : ఇక రామ్‌చరణ్ సినిమాల విషయానికొస్తే దిగ్గజ దర్శకుడు శంకర్ కలయికలో రూపొందిన 'గేమ్ ఛేంజర్'తో సంక్రాంతికి థియేటర్లలోకి రానుంది. ఇటీవల అమెరికాలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ఈవెంట్‌కు డైరెక్టర్ సుకుమార్, ఉప్పెన చిత్ర దర్శకుడు బుచ్చిబాబు అలాగే నిర్మాత దిల్‌రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలో రామ్‌చరణ్ మాట్లాడుతూ శంకర్ అభిమానులు గేమ్ ఛేంజర్ రూపంలో ఓ గొప్ప అనుభూతిని పొందుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సరైన సినిమాలు తీయకపోతే మీరు విమర్శిస్తూ తిరస్కరిస్తారు.

# చదువుల తల్లికి అండగా మంత్రి కోమటిరెడ్డి.. విద్యార్థిని ప్రణవి చొల్లేటికి ఆర్థిక సాయం..!



**హైదరాబాద్ పెన్ పవర్:**మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. చదువుల తల్లికి అండగా ఉంటాని భరోసా ఇచ్చారు. ఇటలిలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పాలిటెన్సికో డి టోరినో (పాలిటో) లో అర్కిటెక్చర్ కన్ స్ట్రక్షన్ లో మాస్టర్స్ లో సీటొచ్చినా.. వెళ్లేందుకు ఆర్థిక స్థోమత లేని విద్యార్థిని ప్రణవి చొల్లేటి తన పరిస్థితిని మంత్రికి విన్నవించింది. విద్యార్థిని గురించి తెలుసుకుని చలించిపోయారు.వెంటనే స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చదువుకునేందుకు ఆర్థిక సాయం అందించారు.
మంత్రి కోమటిరెడ్డి విద్యార్థిని ప్రణవి చొల్లేటిని ఇంటికి పిలిపించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి.. చదువుకు అండగా ఉంటా అంటూ భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే.. వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకుడదని తెలిపిన ఆయన.. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని..అయన అన్నారు.
ప్రణవి చొల్లేటి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల గురించి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి చలించిపోయారు. వెంటనే వారిని పిలిపించుకుని మాట్లాడారు. ప్రతిభావంతురాలైన ప్రణవి చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా మారకూడదన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇవ్వడమే కాదు, కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రణవి చొల్లేటి చదువులకు కావల్సిన ఆర్థిక సహాయం రూ. లక్ష రూపాయిలు అందించారు. ఏ ఇబ్బంది ఉన్నా నేనున్నాని భరోసా కల్పించారు.కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంతో అప్యాయంగా మాట్లాడారని, మేమేవరమో తెలియకపోయినా మా కష్టం తెలుసుకొన్నారు. మమ్మల్ని ఇంటికి పలిచి స్వీట్లు అందించి మర్యాద చేశారు. తన చదువులకు అండగా ఉంటానని చెప్పారని ప్రణవి చొల్లేటి భావోద్వేగానికి లోనయ్యారు. ఆమెకు అప్పటికప్పుడే ఆర్థిక సహాయం చేశారు. చేయడమే కాదు.. ఆమె చదువుల బాధ్యత తీసుకుంటానని కోమటిరెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. మంత్రి సాయంపై ప్రణవి సంతోషం వ్యక్తం చేశారు. తనలాంటి ఎందరో పేద విద్యార్థుల చదువులకు అండగా నిలబడుతున్న మంత్రి కోమటిరెడ్డికి ప్రణవి కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్ ఏఎంబీ మాల్ లో బౌన్సర్లతో యూట్యూబర్ అతి




'**హైదరాబాద్ పెన్ పవర్:**బౌన్సర్లు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. హద్దులు దాటితే వారిపై కఠిన చర్యలు ఉంటాయి' అంటూ హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ ఆనంద్ వార్నింగ్ ఇవ్వటం తెలిసిందే. అతి బిల్డప్ ఇచ్చేందుకు బౌన్సర్లను చుట్టూ వేసుకొని హడావుడి చేసే బ్యాచ్ ఉంటుంది. ఇలాంటి వారికి సేవలు అందించే బౌన్సర్ల తాట తీయాల్సిన అవసరం ఉందన్న విషయం తాజా ఎపిసోడ్ ను చూస్తే అర్థమవుతుంది. ఇంతకూ అసలేం జరిగిందంటే..ఇటీవల కాలంలో సినీ తారలు.. సెలబ్రిటీలకు తోడుగా చిన్నసైజు సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ల హడావుడి ఎక్కువైంది. వారి బాటలోనే యూట్యూబర్లు కూడా. కొందరు తమ ఇమేజ్ ను పెంచుకోవటానికి.. సోషల్ మీడియాలో మరింత ఫేమస కావటానికి పిచ్చి పిచ్చి వేషాలు వేస్తున్నారు. ఇందుకోసం అడ్డదారులు తొక్కుతున్నారు. హైదరాబాద్ కు చెందిన ఒకడు తన ఇన్ స్టా ఫాలోవర్స్ ను పెంచుకోవటానికి వీలుగా ఒక ఎత్తు వేశాడు. కొండాపూర్ లోని శరత్ సిటీ మాల్ కు బౌన్సర్లతో వెళ్లాడు. ఏఎంబీ మాల్ లోని రెండో అంతస్తుకు వస్తే వారికి డబ్బులు ఇస్తానని పేర్కొంటూ.. సూట్ కేసులతో మాల్ వద్ద హడావుడి చేశాడు. అయితే.. అతన్ని అక్కడి ప్రైవేటు సెక్యురిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ఇలాంటి వాటిని తాము అనుమతించమని చెప్పటంతో.. మరేం చేయలేక వెనుదిరిగాడు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.
ఈ హడావుడి చేసినోడ్ని వంశీగా గుర్తించారు. గతంలోనూ సోషల్ మీడియాలో ఫేమస్ కావటానికి వీలుగా కేపీహెచ్ బీలోనూ హడావుడి చేయటంతో.. అక్కడి పోలీసులు అతడి మీద కేసు బుక్ చేశారు. తాజాగా మరోసారి అలాంటి ప్రయత్నమే చేశాడు. ఇతగాడి అతి చేష్టలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఉదంతంపై తాము ఎలాంటి కేసు నమోదు చేయలేదని గచ్చిబౌలి పోలీసులు చెబుతున్నారు. కాకుంటే.. వైరల్ వీడియోల పుణ్యమా అని అతడిపై కేసు నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

# భట్టి గట్టిగా చెబితే వారందరికీ సంక్రాంతికి తీపి కబురేనట




**హైదరాబాద్ పెన్ పవర్:** రైతు భరోసా నిధులను తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని చెప్పారు. దీంతో అధికారులు కూడా సమాయత్తమయ్యారు. ఇందుకు అవసరమైన నిధులను రెడీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ పథకానికి ఎంత మేర నిధులు అవసరమవుతాయి? అవసరమైన నిధులను అప్పులు చేయాల్సి వస్తుందా? అన్న దానిపై అధికారులు కసరత్తులు ప్రారంభించారు. దీనికి తోడుగా ఈరోజు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం అవుతుంది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలను నేడు ఖరారు చేయనున్నారని తెలిసింది.

రైతు భరోసా కింద ఎకరానికి 7,500 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయింది. అంటే ఏడాదిలో ప్రతి ఎకరాకు రైతుకు పదిహేను వేల రూపాయలు నష్టపోయారంటూ విపక్షాలు విమర్శిస్తున్ననేపథ్యంలో నేడు జరిగే ఉప సంఘం సమావేశంలో ఒక విడత నిధులు జమ చేయాలా? లేక రెండు విడతలకు సంబంధించిన నిధులను ఒకే సారి జమ చేయాలా? అన్న నిర్ణయం తీసుకుంటారు. దీంతో పాటు ఎవరికి రైతు భరోసా ఇవ్వాలన్న దానిపై కూడా నేడు జరిగే సమావేశంలో క్లారిటీ రానుందని తెలిసింది. పది ఎకరాల వరకూ ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

**వీరికి మాత్రం...**

అలాగే ఆదాయపు పన్ను చెల్లించే వారికి, ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఈ పథకం నుంచి తొలగించాలని భావిస్తున్నారు. దీంతో చాలా వరకూ లబ్దిదారుల సంఖ్య తగ్గిపోయే అవకాశముంది. తద్వారా రాష్ట్ర ఖజానాపై భారం కూడా తగ్గనుందని ప్రభుత్వం భావిస్తుంది. గత ప్రభుత్వం భూమి ఉన్న అందరికీ రైతు భరోసా ఇచ్చింది. అయితే సాగు అయ్యే భూములకే ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం కూడా మరింతగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వెసులు బాటు కల్పించనుంది. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలన్నీ నేడు సమావేశమయ్యే మల్లు భట్టి విక్రమార్క ఉపసంఘం ఖరారు చేయనుండటంతో ఏ నిర్ణయాలు తీసుకుంటారన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# అల్లు అర్జున్ వ్యవహారంపై ప్రశ్న... పవన్ రియాక్షన్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంధ్య థియేటర్ ఘటన, అల్లు అర్జున్ అరెస్టు, తదనంతర పరిణామాలు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. "పుష్ప-2" బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం, ఆమె కుమారుడు గత మూడు వారాలకు పైగా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటం తెలిసిందే.

ఇక దీనిపై పోలీసులు, తెలంగాణ ప్రభుత్వం సీరియస్ గా స్పందించింది. ఇందులో భాగంగా.. ఈ కేసులో ఏ11 గా ఉన్న అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసింది. బెయిల్ పై విడుదలైన అల్లు అర్జున్ అటు చిరంజీవిని, ఇటు నాగబాబును వారి వారి ఇళ్లకు వెళ్లి కలిశారు. తన అరెస్టు, తదనంతర పరిణామాల్లో తనకు సంఘీభావం తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పినట్లు చెబుతున్నారు.ఇటీవల కాలంలో బెయిల్ పై విడుదలైన ఆయనను మరోసారి విచారించారు పోలీసులు. ఇక తెలంగాణ రాజకీయాల్లో ఇది అత్యంత హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ వర్సెస్ బీఆరెస్స్ అండ్ బీజేపీ అన్నట్లూ మారిపోయింది. ఇక.. ఏపీలో వైసీపీ నేతలు కూడా ఈ వ్యవహారంపై స్పందించారు.. అల్లు అర్జున్ కు బాసటగా నిలిచారనే చర్చ బలంగా జరిగింది.దీంతో.. ఎవరు అవునన్నా కాదన్నా.. ఏ కోణంలో చూసినా ఇది హాట్ టాపిక్ గా మారిందనే చెప్పాలని అంటున్నారు. ఈ ఘటన అనంతరం ఇకపై బెనిఫిట్ షోలు ఉండవని.. అన్ని సినిమాలకూ టిక్కెట్ ధరలు పెంచుకునే వెసులుబాటు ఉండదని ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చిందని చెబుతున్నారు. అయితే... ఈ విషయంపై స్పందించడానికి సినీ నటుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందించట్లు కనిపించలేదు!సాధారణంగా గతంలో 'సినిమా విషయాలు - ప్రభుత్వ నిర్ణయాలు' అనే అంశాలపై నిత్యం తనదైనశైలిలో స్పందిస్తూ, విశ్లేషణలు చేసిన పవన్.. తాజా విషయంపై మాత్రం ఇప్పటి వరకూ స్పందించన దాఖలాలు లేవనే చర్చ మొదలైంది. ఈ సమయంలో దీనిపై స్పందించాలని అడిగిన విలేఖరిపై పవన్ అసహనం వ్యక్తం చేశారనే విషయం హాట్ టాపిక్ గా మారింది!అవును... గాలివీడు ఘటనలో గాయపడిన ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించేందుకు కడప రిమ్స్ ఆస్పత్రికి వచ్చిన సందర్భంగా అల్లు అర్జున్ అరెస్ట్ పై పవన్ కల్యాణ్ ను విలేకరులు ప్రశ్నించారు! దీంతో... ఇది సంబంధం లేని ప్రశ్న అన్నట్లుగా సమాధానం చెప్పిన పవన్ కు మరో ప్రశ్న ఎదురైంది.ఇందులో భాగంగా... "అల్లు అర్జున్ మీ ఫ్యామిలీ మెంబర్ కదా?".. అనే ప్రశ్న ఎదురవ్వగా.. "ఇక్కడ మనుషులు చచ్చిపోతుంటే మీరు సినిమాల గురించి మాట్లాడటం ఏమిటి?" అని ఎదురు ప్రశ్నించారు. ఇంతకంటే పెద్ద విషయాలపై స్పందించాలని అసహనం వ్యక్తం చేశారు! దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది!

## 'మన్ కీ బాత్'లో అక్కినేని నాగేశ్వరరావును గుర్తుచేసుకున్న మోదీ



**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్' లో ప్రధాని నరేంద్ర మోదీ దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు పేరును ప్రస్తావించారు. తెలుగు సినిమాకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలను చూపిస్తూ టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రతి నెలా చివరి ఆదివారం ప్రధాని మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమం నిర్వహిస్తారనే విషయం తెలిసిందే. తాజా ఎపిసోడ్ లో మోదీ సినిమా ఇండస్ట్రీ గురించి మాట్లాడారు. భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు.వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో తెలుగుతో సహా పలు భాషలకు చెందిన సినీరంగ ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు.

## ఈ మంత్రులేందయ్యా... కొత్తోళ్లు అయితే ఇలాగే ఉంటది మరి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు.

**సామాజికవర్గానికి చెందిన...**

మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది.

**పోలీసులకు వార్నింగ్ ఇచ్చి...**

రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి.

# ఏడాది అంతంలో బోల్డంత ఆనందం.. బంగారం ధరలు తగ్గాయ్



హైదరాబాద్ పెన్ పవర్:బంగారం ధరలు ఎక్కువ అవుతాయనుకున్న సమయంలో అప్పుడప్పుడు ఇలా వినియోగదారులను ఊరిస్తుంటాయి. ధరలు తగ్గకపోయినా స్థిరంగా ఉంటే చాలు అదే పదివేలు అనుకునే వారు కోకొల్లలు. ఎందుకంటే ఇటీవల కాలంలో బంగారం ధరలు విపరీతంగా పెరిగాయి. కొనుగోలుదారులను ఆందోళనకు గురి చేశాయి. అసలు బంగారాన్ని సొంతం చేసుకునే అవకాశముందా? అన్న అనుమానం అనేక మందిలో బయలుదేరింది. అంతగా ధరలు పెరిగి మరీ నిరాశకు గురి చేశాయి. దీంతో వ్యాపారాలు కూడా భారీగా పడిపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే గతంలో ఎన్నడూ లేని విధంగా పెళ్లిళ్ల సీజన్ లో అతి తక్కువగా అమ్మకాలు జరిగింది ఈ సీజన్ లోనేనని వ్యాపారులు చెబుతున్నారు.

**ఖర్చులు తగ్గించుకుని...**

వ్యాపారాలు పడిపోవడంతో జ్యూయలరీ దుకాణాల యాజమాన్యం కూడా ఆందోళనలో ఉంది. ఇతర ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. అనేక కార్పొరేట్ దుకాణాలు సయితం ప్రకటనలకు దూరంగా ఉండటానికి కారణం అమ్మకాలు పడిపోవడమేనని అంటున్నారు. నిర్వహణ ఖర్చులు కూడా తగ్గించుకునే ప్రయత్నంలో పడ్డారు దుకాణాల యాజమాన్యం. మరో వైపు కొనుగోలుదారులు అంత ధరలు వెచ్చించి కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడానికి కూడా కారణాలు అనేకం ఉన్నాయి. ఇంత పెరిగిన ధరలు ఒక్కసారిగా తగ్గితే తాము నష్టపోతామని జంకుతున్నారు. కానీ మార్కెట్ నిపుణులు మాత్రం బంగారం ధరలు ఎట్టిపరిస్థితుల్లో పడిపోవని, పెట్టుబడిలో నష్టం రావని చెబుతున్నారు.


**తగ్గిందిగా...**

కానీ వినియోగదారులలో నమ్మకం మాత్రం కుదరడం లేదు. బంగారం అంటే ఐశ్వర్యంగా భావించే కొందరు మాత్రమే కొనుగోలు చేయడానికి ముందుకు వస్తున్నారు.

అదీ తమ అవసరాలకు తప్పని సరి పరిస్థితుల్లో కొనుగోలుచేసే వారు మరికొందరు. పెట్టుబడి పెట్టి బంగారంపై లాభాలు సాధించాలని ఇకొందరు మాత్రం కొనుగోలు చేస్తున్నారు.

ఈరోజు దేశంలో బంగారం ధరలు భారీగా తగ్గాయి. వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 71,350 రూపాయలుగా నమోదయింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 77,840 గా ట్రెండ్ అవుతుంది. కిలో వెండి ధర 99,900 రూపాయలుగా ఉంది.

# విజయశాంతికి అదే రాజకీయంగా నష్టం తెచ్చిపెడుతుందా?




హైదరాబాద్ పెన్ పవర్:రాజకీయాల్లో రాణించలేని నేతలకు మనకు కొదవలేదు. అయితే అలా వచ్చి ఇలా రాజకీయాల నుంచి "తెర"మరుగైన వారు అనేక మంది ఉన్నారు. వారిలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ఒకరు. సినీ రంగంలో ఒక వెలుగు వెలిగిన విజయశాంతి రాజకీయ రంగంలో మాత్రం పెద్దగా రాణించలేకపోయారు. కేవలం ఒకే ఒక్కసారి ఆమె పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. ఆమె యాటిట్యూడ్ కూడా ఇందుకు కారణమని అనుకోవాలి. విజయశాంతిని ఏ పార్టీ ఓన్ చేసుకోకపోవడానికి కారణం కూడా అదేనంటారు. కేవలం ఎన్నికల సమయంలోనే ఆమె కనిపించడం, తర్వాత ఇంటికే పరిమితమవ్వడం దశాబ్దాలుగా జరుగుతున్నదే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైనా పదవి వస్తుందని భావించినా విజయశాంతి గురించి పట్టించుకునే వారే పార్టీలో లేరన్నది వాస్తవం.

**పార్టీలన్నీ మారుతూ...**

విజయశాంతి దాదాపు అన్ని పార్టీలూ మారారు. తొలుత బీజేపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయశాంతి తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టారు. తల్లి తెలంగాణ పార్టీ పేరుతో ఆయన జనంలోకి వెళ్లారు. కానీ జనం ఆదరించలేదు. అయితే తెలంగాణ ప్రత్యేక ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో ఆ పార్టీని అప్పటి టీఆర్ఎస్ లో విలీనం చేశారు. కేసీఆర్ ఆమెను ఆదరించి దగ్గరకు తీశారు. మెదక్ ఎంపీని చేశారు. అయితే కేసీఆర్ తో సఖ్యతగా ఉండలేకపోయారు. అదే అక్కడే ఉండి ఉంటే పదేళ్ల పాటు ఏదో ఒక పదవి విజయశాంతిని వరించేది. కానీ తన యాటిట్యూడ్ మూలంగానే ఆమె పార్టీని వదిలి బయటకు వచ్చేశారు.

**నిలకడలేమితో...**

తర్వాత మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. అక్కడ కూడా నిలకడగా ఉండలేదు. కనీసం గాంధీభవన్ కు రావడానికి కూడా విజయశాంతికి మనసొప్పలేదు. అయినా 2018 ఎన్నికల్లో విజయశాంతికి ప్రచార కమిటీ బాధ్యతలను అప్పగించారు. కానీ తర్వాత మళ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పార్టీ మారారు. తిరిగి బీజేపీ చెంతకు చేరారు. కొన్నాళ్లు బీజేపీలో కొనసాగిన విజయశాంతి తర్వాత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ను అధికారంలోకి రానివ్వకూడదంటూ ఆమె బాగానే తిరిగారు. అయితే మొత్తం మీద 2023 ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తనకు ఏదో ఒక అవకాశం వస్తుందని భావించినా ఇంత వరకూ ఆమెను పట్టించుకునే వారు లేరు.

**చాలా మంది వెయిటింగ్ లో...**

అసలు పార్టీలో విజయశాంతి ఉన్నారా? లేదా? అన్న విషయంలో నేతలకే సందేహంగా ఉంది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తూ నేనున్నానంటూ ఆమెచెబుతున్నా మెదక్ జిల్లా నేతలు కూడా విజయశాంతిని పట్టించుకోవడం లేదు. రాహుల్ గాంధీ వచ్చినా ఆమె కలవడానికి ఇష్టపడరు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరు.కానీ పదవి కావాలంటారు. అందుకు ఎవరు మాత్రం అంగీకరిస్తారు? విజయశాంతికి రానున్న కాలంలో ఏ పదవి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి తాను ఉన్న పార్టీ వచ్చినా, ఆమెకు రాజకీయంగా ఉపయోగం లేదు. నేతలు కూడా ఆమెవల్ల ఉపయోగమేంటన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. కాంగ్రెస్ లో ఇప్పటికే హేమాహేమీలు పదవుల కోసం వెయిటింగ్ లో ఉన్నారు. విజయశాంతికి మాత్రం ఎలాంటి పదవి దక్కే అవకాశం లేదన్నది మాత్రం తెలంగాణ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది.